జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 30-12-2025 పేజీలు : 12

కరీంనగర్, బ్యూరో డిసెంబరు 29: ఈ ఏడాది కాలంలో సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు గత ఏడాదికంటే అధికంగా నమోదయ్యాయి. రోడ్డు ప్రమాదాలు, హత్యలు, దొంగతనాలు గత ఏడాదితో పోల్చిచూస్తే ఇంకా అదుపులోకి రాలేదు. కిడ్నాప్‌లు, అత్యాచారాలు, చీటింగ్ కేసులు మాత్రం కొంత వరకు తగ్గుముఖం పట్టాయి. కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ రకాల కేసులకు సంబంధించి నేరస్థులకు శిక్షలు వేయించటంలో కమిషనరేట్ పోలీసులు సఫలీకృతమయ్యారు. పకడ్బందీ సాక్ష్యాలను ప్రవేశపెట్టిన పోలీసులు 53 మంది నిందితులకు జైలుశిక్షలు పడేలా చర్యలు తీసుకోగా ఇందులో 5గురు నిందితులకు జీవితఖైదు శిక్ష పడింది. మహిళలు, యువతులు, విద్యార్థినిలను వేధిస్తున్న పోకిరీలలపై షీటీం పోలీసులు కొరఢాఝులిపించి 70 కేసులు నమోదు చేశారు. అయితే రోడ్డు ప్రమాదాలు, మహిళలపై నేరాలు ఇంకా అదుపులోకి రాకపోవటం ఆందోళనకరమైన విషయం. కరీంనగర్ పోలీస్‌కమిషనరేట్‌లో 2025 సంవత్సరంలో వివిధ రకాల నేరాలకు సంబంధించి 5,126 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం 6,164 కేసులు నమోదయ్యాయి. డయల్ 100 ద్వారా 49,342 ఫిర్యాదులురాగా అన్నింటికీ బ్లూకోల్ట్స్ పోలీసులు సరాసరి 7నిమిషాల 11 సెకనలలో స్పందించారు. ఆపరేషన స్మైల్ అండ్ ఆపరేషన ముస్కానద్వారా టాస్క్‌ఫోర్స్ టీంలు ఏర్పాటు చేసి 2025లో 141 మంది బాలబాలికలను గుర్తించి సంరక్షకులకు అప్పగించారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా సైబర్ మోసాలపై 2,437 ఫిర్యాదులురాగా 280 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 352 కేసుల్లో 1 కోటి 10 లక్షల 9 వేల 444 రూపాయలు కోర్టు ద్వారా బాధితులకు అందజేశారు. గత ఏడాది 208 కేసులే నమోదయ్యాయి. ఈ సంవత్సరం 72 ఎఫ్ఐఆర్‌లు ఎక్కువగా నమోదు కావటంతో పాటు ఫిర్యాదులు కూడా అధికంగానే ఉన్నాయి.






## ఇద్దరు నిందితుల అరెస్టు

మిగతా 3లో...

1150 గ్రాముల గంజాయి, 12.58 కిలోల కాపర్ వైర్, రెండు బైక్ లు స్వాధీనం

విలేకరుల సమావేశంలో ఏసీపి విజయ్ కుమార్ వెల్లడి

## ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా పంపిణీకు చర్యలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి

యూరియా పంపిణీ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 29: సాగు చేసే ప్రతి రైతుకు అవసరమైన మేర సమృద్ధిగా యూరియా సకాలంలో పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు .రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీ పై ముఖ్య కార్యదర్శి కే రామకృషారావు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపాల్గొన్నారు.ఈ సందరరేగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం నుంచి

మిగతా 9లో...

## పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- యుఐపిటి కేసులు వేగంగా పూర్తి చేయాలి

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

5లో..



# ఎల్లారెడ్డిపేట మండల "గోప "ఆధ్వర్యంలో ఆర్మీ అగ్ని వీర్ జవాన్ సన్మానం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గోపా ఎల్లారెడ్డిపేట మండల శాఖ సోమవారం రోజు అగ్ని వీరికి ఆర్మీ జవాన్ పల్లె దినేష్ గౌడ్ తిమ్మాపూర్ కి నూతనంగా ఎన్నికైన గొల్లపెల్లి గ్రామ సర్పంచి కొండ రమేష్ గౌడ్ ఘన సన్మానాన్ని గౌడ అఫీషియల్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కదిర రమేష్ గౌడ్ సందరరేగాఇద్దరినీఘనంగాసన్మానించడంనిర్వహించారు.ముంద ం ముందు మన గౌడ బిడ్డలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఈ సందరరేగా తెలియజేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో గోప మండల అధ్యక్షులు కదిరి రమేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు బుర్ర ఉపేందర్ గౌడ్, మరియు గౌడ నాయకులు



గంట అంజయ్య గౌడ్, నాగుల ప్రదీప్ గౌడ్, మర్దనపేట లచ్చ గౌడ్ ,కదిరె శ్రీనివాస్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది

**-హెల్ప్ డెస్క్ ద్వారా ఎంతో మందికి సహాయం అందిస్తుస్తున్నాం**

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**సోమవారం : 29**
ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక అయ్యిందని గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని ఇప్పటికి దాదాపు ఐదు వందలకు పైగా కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో లేదా సుడా కార్యాలయంలో బాధితులు సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.చెక్కులు పొందిన వారు పాకాల జ్యోతి,వరాల స్వామి,మహమ్మద్ యాకుబ్, జేరిపోతుల నర్సింగం,లింగంపల్లి పుణ్యవతి,మహమ్మద్ షెఫీ,చర్ల రజిత,దారం స్రవంతి,షైరిన్,ఐలయ్య,సుధాకర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,శబానా మహమ్మద్,సయ్యద్ ఖలీల్,మాసూమ్ ఖాన్, ముల్కలా యోనా,జాఫర్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అలోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలో ప్రథమ స్థానం




**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
లివిద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం పట్ల చక్కటి అవగాహన కల్పించాలని మరియు వైజ్ఞానిక శాస్త్రంలో పలు నమూనాలు రూపొందించేందుకు ప్రోత్సాహంతో పాటు కావలసినటువంటి వనరులను కల్పించినట్లయితే అదుతేాలు స ృష్టించ గలుగుతారని అలోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అలోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడమే కాకుండా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి చెకుముకి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో అదుతేమైనటువంటి ప్రణాళికలతో ఆసక్తికరమైన నమూనాలను రూపొందించి వైజ్ఞానిక శాస్త్రంలో ఖ్యాతి గడించడమే కాకుండా కీలకమైన స్థానాన్ని కైవసం చేసుకోవాలని చెప్పారు. మన భారత దేశంలోని ప్రధాన శాస్త్రవేత్తలైన సివి రామన్, జెసి బోస్, హరి గోవిందు ఖురాన గార్ల నుండి స్ఫూర్తిని తీసుకొని ప్రాజెక్టులను తయారు చేయాలని వారు చెప్పారు.పాఠశాల లో నిపుణులైన వైజ్ఞానిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నమని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కే.ఓం కార్తికేయ, 10వ తరగతి, ఎస్.రీషాల్, 9వ తరగతి ఓ.శివ స్మరణ్ రెడ్డి,ఎనిమిదో తరగతి అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి జాతీయస్థాయిలోనూ ప్రతిభ చాటాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైజ్ఞానిక శాస్త్రం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి

**ఎస్ జి ఎఫ్ ఐ అండర్-17 కరాటే పోటీలకు ఎంపికైన**

**మంథని విద్యార్థి దేవాన్ష్**



**మంథని, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రం తరపున జనవరి నెలలో పూణే లో జరిగే ఎస్.జి.ఎఫ్.ఐ జాతీయ స్థాయి కరాటే పోటీలకు మంథనికి చెందిన డి. దేవాన్ష్ ఎంపిక అయ్యాడు. గోదావరిఖని ఆర్ సిఒఎ క్లబ్ లో పెద్దపల్లి జిల్లా ఎస్ జిఎఫ్ఐ సెక్రటరీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మంథని జెకెఎ షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్ స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు విద్యార్థి డి. దేవాన్ష్ అండర్- 17 62 కెజీల విభాగంలో అత్యధిక ప్రతిభను కనబరచి గోల్డ్ మెడల్ గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ పోటీలకు ఎంపికైన దేవాన్ష్ ను జెకెఎ సౌత్ జోన్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

# సింగరేణి మారుపేరు బాధితుల సమస్య పరిష్కరించండి

**అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే**

**గోదావరిఖని , డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**
సింగరేణి మారుపేరు బాధితుల సమస్యను పరిష్కరించాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి



చేశారు.సోమవారం ఆయన రామంగుండం నియోజక వర్గానికి సంబంధించిన వివిధ సమస్యలు అసెంబ్లీ ద ృష్టికి తీసుకెళ్లారు.కొన్ని సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా మారుపేరు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయంలో ప్రభుత్వం వారికి సత్వరమే న్యాయం చేయాలని కోరారు.సింగరేణి వ్యాప్తంగా వందల మంది కార్మికుల పిల్లలు మారు పేర్లు,విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సంస్థలో ఉద్యోగం రాక రోడ్డున పడే ప్రమాదం ఉందని,వెంటనే మారు పేరు బాధితుల సమస్యను,రామగుండంలో 1౦800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటుచేయాలని,ఈ విషయంలో ఇటీవల మంత్రి వర్గంలో కేబినెట్ నిoయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ప్రాంతానికి వీలైనంత తొందరగా వచ్చి ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేయాలని కోరారు.తద్వారా ఈ ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పారిశ్రామిక అభివ ృద్ధి వల్ల గౌడ కులస్తులు ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని,ఇప్పటికే చాలా వరకు గౌడ కులస్తులకు సంబంధించిన తాటి,ఈత చెట్లు పరిశ్రమల ఏర్పాటు జరగడం లేదని,వారి జీవనోపాధి కోసం సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను అప్పగిస్తే తాటి,ఈత వనాలను ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతారని,రాష్ట్రవ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి 50 ఏళ్ల వయసు నిండిన వారికి పెన్షన్ విధానం అమలు చేయాలని,సూక్ష్మ పనులు నిర్వహించే వారు కంటి సమస్యలతో బాధపడుతున్నారని,వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని,పుస్తె- మట్టలు తయారు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# గ్రామపంచాయతీ నర్సరీల నిర్వహణపై శిక్షణ

**పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన**

సుల్తానాబాద్:డిసెంబర్29(ప్రజాజ్యోతి):2026-27ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నర్సరీల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.నర్సరీల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలు, మొక్కల ఎంపిక, సంరక్షణ విధానాలపై అటవీ శాఖ అధికారులు వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఆర్.డి.ఓ కలిందిని హాజరై మాట్లాడుతూ. గ్రామాభివ ృద్ధిలో నర్సరీల పాత్ర కీలకమని, మొక్కల పెంపకం, సంరక్షణలో నిర్లక్ష్యం వహించకుండా సమిష్టి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా నర్సరీల నిర్వహణలో నాణ్యత పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి నీలగిరి దివ్యదర్శన రావు, అటవీ శాఖ అధికారి మంగీలాల్, ఎంపీడీఓ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్‌ను సన్మానించిన పల్లిమక్త సర్పంచ్

**కోనరావుపేట: డిసెంబర్.29(ప్రజా జ్యోతి):**

నూతనంగా ఎన్నికైన పల్లిమక్త సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ కొనరావుపేట తహసిల్దార్ వరలక్ష్మిని శాలువాతో సన్మానించి బొకే అందజేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో తహసిల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది చేసిన సేవలను పాలకవర్గ సభ్యులు ప్రశంసించారు. గ్రామాభివ ృద్ధి కార్యక్రమాల్లో అధికారుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని, ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేరవేయడంలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది

**హెల్ప్ డెస్క్ ద్వారా ఎంతో మందికి సహాయం అందిస్తున్నాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 29( ప్రజా జ్యోతి ):**

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక అయ్యిందని గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని ఇప్పటికి దాదాపు ఐదు వందలకు పైగా కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో లేదా సుడా కార్యాలయంలో బాధితులు సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.చెక్కులు పొందిన వారు పాకాల జ్యోతి,వరాల స్వామి,మహమ్మద్ యాకుబ్, జేరిపోతుల నర్సింగం,లింగంపల్లి పుణ్యవతి,మహమ్మద్‌షెఫీ,చర్లరజిత,దారంస్రవంతి,షైరిన్,ఐలయ్య,సుధాకర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,శబానా మహమ్మద్,సయ్యద్ ఖలీల్,మాసూమ్ ఖాన్, ముల్కలా యోనా,జాఫర్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మోతిలాల్ నాయక్

**ధర్మారం డిసెంబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. మోతిలాల్ నాయక్ సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఎస్ హెచ్ వి ఆర్ పర్యవేక్షులు కటికేనపల్లి ప్రాథమిక పాఠశాల సందర్శనలో భాగంగా కటికేనపల్లి ప్రాథమిక పాఠశాల అవరణము చుట్టు,పాఠశాల పరిశుభ్రత విద్యార్థుల క్రమశిక్షణ, మూత్రశాలలు,మధ్యాహ్న భోజనం,స్వచ్ఛ హరితం విద్యార్థుల సంఖ్య పెరుగుదలను పర్యవేక్షించి ఎస్ హెచ్ విఆర్ పర్యవేక్షులు 5స్టార్ రేటింగ్ నిర్ధారించారు.స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో ప్రథమ స్థానంలో కటికనపల్లి ప్రాథమిక పాఠశాల నిలిచింది.ఇందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ నాయక్ ను జిల్లా కలెక్టర్ అభినందించి,ప్రశంసా పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శారద,అకాడమిక్ మానటరింగ్ అధికారి పీఎం షేక్,కమ్యూనిటీ మానటరింగ్ అధికారి కవిత పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీలలో భాగంగా ఇద్దరు నిందితుల అరెస్టు

**1150 గ్రాముల గంజాయి, 12.58 కిలోల కాపర్ వైర్, రెండు బైక్ లు స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో ఏసీపి విజయ్ కుమార్ వెల్లడి**




**చొప్పదండి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 1150 గ్రాముల గంజాయి, 12.58 కిలోల కాపర్ వైర్, రెండు బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ రూరల్ ఏసిపి జి. విజయ్ కుమార్ వెల్లడించారు. సోమవారం చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక గుమ్లాపూర్ క్రాసింగ్ వద్ద ఎస్సై నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై చొప్పదండికి చెందిన రామ్ టెక్ శివప్రసాద్, భూపాలపట్నం గ్రామానికి చెందిన గోగులకొండ మహేష్ రాగా వారిని తనిఖీ చేయడంతో వారి వద్ద గంజాయి లభించిందన్నారు. జూలపల్లి కి చెందిన నీరుమట్ల అజయ్ తో కలిసి గంజాయిని మహారాష్ట్రలోని చంద్రపూర్ నుండి తక్కువ ధరలకు తీసుకొని వచ్చి చొప్పదండి ప్రాంతంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారని ఏసీపి తెలిపారు. జిల్లాలోని చొప్పదండి, కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్, రామడుగు, గంగాధర, పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాన్స్ఫార్మర్ లు దొంగిలించి, వాటి నుంచి వచ్చే కాపర్ ను చొప్పదండిలోని స్క్రాప్ యజమాని హనుమండ్ల మల్లేశంకు విక్రయిస్తున్నారని తెలిపారు. కరీంనగర్ టూ టౌన్ పరిధిలో గల శర్మ నగర్ లో ఒక బైక్ దొంగతనం చేసి ఆర్నకొండకు చెందిన మోదం పల్లి శేఖర్ కు అమ్మినట్లు ఒప్పుకోగా వాటిని రికవరీ చేశామని చెప్పారు. నిందితుల్లో ఒకరైన శివ పై గతంలో వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైకు దొంగతనం, హౌస్ బ్రేకింగ్, చొప్పదండి పరిధిలో కాపర్ దొంగతనం కేసులు ఉన్నాయని, గోవులకొండ మహేష్ పై కాపర్ దొంగతనం కేసు ఉన్నదని వివరించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు జూలపల్లికి చెందిన నేరుమట్ల అజయ్ పై వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కేసులను చేధించి విజయవంతంగా పూర్తి చేసిన చొప్పదండి సీఐ ఏ. ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేష్ రెడ్డి, ఏఎస్ఐ ఫసియుద్దీన్, కానిస్టేబుళ్లు అనిల్ కుమార్, స ృజన్, భార్గవ్, అరవింద్ లను ఎసిపి విజయ్ కుమార్ అభినందించారు.నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో జరుపుకోండి నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని ఎసిపి విజయ్ కుమార్ అన్నారు. అనవసరంగా రోడ్లపైకి వచ్చి హంగామా చేయవద్దని, రోడ్లపై కేకులు కట్ చేసి హంగామా స ృష్టిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాగా యువత గంజాయి బారిన పడొద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.




# లక్ష్మీపూర్ లో మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**తిమ్మాపూర్ డిసెంబర్ 29 ( ప్రజాజ్యోతి ) :**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పశు వైద్య కేంద్రంలో పశు గణన అధికారి ఒలగుత్తుల పోచయ్య ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్ హాజరై గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా గొర్రె కాపరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈరోజు దాదాపు 1500 గొర్రెలకు, మేకలకు మందు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రె కాపర్ల సంఘం అధ్యక్షులు చుక్క రాజమల్లు, వార్డు మెంబర్లు చుక్క శ్రీనివాస్, నగునూరి సంపత్, కొమ్మగల్ల కవిత-అశోక్, పాదం సందీప్, వీర్ల కొటేశ్వర్, తొంటి ఓదెలు, గ్రామస్తులు అమ్ముల కుమారస్వామి, చుక్క కొండయ్య, కొయ్యడ రంగస్వామి, ఎర్ర కొమురయ్య, తోటి ఓదెలు, కూకట్ల రంగస్వామి, పెద్ది శ్రీకాంత్, బండారి మల్లేష్, రాపాక రమేష్, పిట్టల రంగస్వామి, కాల్వ ఓదెలు, కాల్వ లక్ష్మయ్య, ఆఫీస్ సవార్డినేటర్ వి. మల్లయ్య మరియు గొర్రె కాపర్ల సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి



**తిమ్మాపూర్ డిసెంబర్ 29( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లో అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్స్ గురించి తిమ్మాపూర్ మండల అభివృద్ధి గురించి మాట్లాడారు.

# ఖనిలో రామగుండం ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



**గోదావరిఖని , డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**
రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ స్వరకారుల సమస్యలు పరిష్కరించడంపై ఆ సంఘం హర్షం వ్యక్తం చేసింది.సోమవారం స్థానికస్వతంత్ర చౌక్ వద్ద ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభి షేకం నిర్వహించారు.సంవత్సరాలు పైబడిన స్వంకారులకు పెన్షన్ అమలు చేసేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు కృతజ్ఞతలు చిత్రపటానికి రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వరకార సంఘం స్థానిక స్వతంత్ర చౌక్ లో ఎమ్మెల్యే చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వరకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి మాట్లాడుతూ కార్పొరేట్ జ్యువెలరీ షాపుల వల్ల పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అసెంబ్లీ మాట్లాడడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో స్వరకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్,రామగుండం కార్పొరేషన్ స్వరకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్,కోశాధికారి కట్టా శ్రీధరాచారి,నాయకులు శ్రీరామోజు సత్యనారాయణ,శ్రీరామోజు జగన్,గాలిపెల్లి రమేష్,బొజ్జ పురుషోత్తం,గద్దం వెంకటేశ్వర్లు,కందుకూరి అశోక్ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ





**కొనరావుపేట: డిసెంబర్.29(ప్రజా జ్యోతి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలతో "మోదీ గిఫ్ట్" పేరుతో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ అందజేస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కొనరావుపేట మండలంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కొనరావుపేట మండలంలోని , కొలనూర్, ధర్మారం, నాగారం, కొనరావుపేట మండలనికి చెందిన 10వ తరగతి విద్యార్థులకు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ ముఖ్య అతిథిగా హాజరై బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ కలిసి సైకిళ్ల పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పాఠశాలలకు సులభంగా చేరుకునేందుకు ఈ సైకిళ్లు ఎంతో దోహదపడతాయని, విద్యలో వెనుకబాటుతనాన్ని తొలగించడమే ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు బండ మల్లేశం,జిల్లా కార్యదర్శి సురేందర్రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం, జక్కుల తిరుపతి,మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ, అజ్మీరతండ సర్పంచ్ జయరాం, అనిల్ తిరుపతి,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ,ఉపాధ్యాయులు ,బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట లో పెద్ద సంఖ్యలో మోడీ మన్ కీ బాత్ వీక్షించిన ప్రజలు



**చొప్పదండి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రాగం పేట గ్రామంలో ప్రతి నెల చివరి ఆదివారం వచ్చే ప్రధాని మోడీ మన్ కీ బాత్ రికార్డెడ్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులతో కలిసి ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత వీక్షించారు.ఈ సందర్భంగా బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృషా?రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒకవైపు ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచితే, కాంగ్రెస్ నాయకులు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ ఎత్తివేస్తుందని ప్రచారం చేయడం హాస్యాస్పదమని అన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ,గుమ్లాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ భత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు మొగిలి మహేష్ , చిల్లా శ్రవణ్ కుమార్, అర్నకొండ తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య ,బైరగొని కిట్టు గౌడ్, మొగిలి సారయ్య, తాటికొండ కుమార్ , మేకల కనకయ్య, వార్డు సభ్యులు శిరవేణి మల్లేశం, శిరవేణి సంపత్ ,శిరవేణి సంతోష్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, గడ్డం రమేష్, శ్రీపాద రవీందర్, రాపల్లి శ్రీనివాస్, దయాల శేఖర్, వెంకటరమణ, మొగిలి మహేష్ , పొలవేణి సంతోష్, తమన వేణి శ్రీనివాస్, ఏలిగేటి సదయ్య, దుష్యంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**
జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లో ఈ రోజు వరకు 4246 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా కి 22,368 మెట్రిక్ టన్నుల యూరియా సప్లై చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా సేల్స్ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు మొక్క జొన్న సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని రైతులకు భరోసానిచ్చారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**
ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ .. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్‌బాబుఇతరఉన్నతాధికారులతోకలిసిదరఖాస్తులుస్వీకరించారు.కొన్నిదరఖాస్తులనుఅక్కడికక్కడేపరిష్కరించారు. మొత్తం 379 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 74, హౌసింగ్ శాఖకు సంబంధించి 67 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా పార్లమెంట్ కు ఎన్నిక కావాలి అని వేములవాడ రాజన్న కు పూజలు

**వేములవాడ డిసెంబర్, 29: ప్రజాజ్యోతి:**
సౌత్ ఆస్ట్రేలియా పార్లమెంట్ ఎన్నికల్లో లిబరాల్ పార్టీ తరుపున, ఎంపి గా పోటీ చేస్తున్న యారాల. హరిత సోమవారం రోజున రాజన్న ను దర్శనం చేసుకొన్నారు. హన్మకొండ జిల్లా పరకాల మండలం రామక్రిష్ణ పురంకు చెందిన తన గెలుపును కాంక్షిత కుటుంబ సామెతముగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మా ర్చిలో జరిగే ఎన్నికల్లో విజయం సాదించాలి అని మొక్కుకున్నారు. ఆలయంలో వేదపండితులు వారు విజయం సాదించాలి అని దీవించారు.



## రజక జర్నలిస్టులకు ఆత్మీయ సన్మానం



**గోదావరిఖని , డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):** గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సంయుక్త కార్యదర్శులుగా ఇటీవల ఎన్నికైన రజక సామాజిక వర్గానికి చెందిన మామిడి అశోక్,పైడాకుల బిక్షపతికి రజక సంఘం ఘనంగా సత్కరించింది.సోమవారం తిలక్‌నగర్‌లోని విశ్వంఫంక్షన్‌హాల్‌లో వారికి శాలువా కప్పి సన్మానించారు.పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా పలుగురు నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజాభివృద్ధికి ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు.రజక జాతికి చెందిన పాత్రికేయులు పదవులు దక్కించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి రాగుల రవిందర్,వడ్లూరి దేవయ్య,ములుకుంట్ల రాజేశం,దామనపల్లి రాజేశం,పైడి రాజయ్య,ముక్కెర శ్రీనివాస్,తిరుపతి,ఎలబోతారం సదానందం,బిజ్జిగిరి వెంకటరాజం,మామిడి మహేందర్,తోటపల్లి శ్రీనివాస్,పసునూటి రాజేందర్,నగునూరి రాజేశం,పైతరి సురేష్,కొల్లూరి గోపాల్,నడిగొట్టు పోశం,సూరి శంకర్,కంచర్ల సారయ్య, పోలంపల్లి సారయ్య,గుండ్రాతి నారాయణ,కాసర్ల సురేష్,పైండ్ల భిక్షపతి పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**-ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 29:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం 25వ వార్డు ఉదయ నగర్ కు చెందిన ఎన్. జ్యోతి తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఎన్. కాంతమ్మ రాజయ్య దంపతులు తమ పెద్ద కుమారుడు, కొడెలు 20 సంవత్సరాల నుంచి బాగోగులు చూడడం లేదని, పోలీస్ స్టేషన్ నందు తప్పుడు కేసులు పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలకుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన మల్లమ్మ ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, పునాది వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నామని, 3 నెలలు గడిచిన బిల్లులు మంజూరు కావడం లేదని, తమ బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు..ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పల్లె దవాఖానలకు కు ఫర్నిచర్ వెంటనే అందించాలి

**-బిజెపి మండల నేత తాటికొండ కుమార్**



**చొప్పదండి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** మండలంలోని పల్లె దవఖానలకు రాష్ట్ర ప్రభుత్వం ఫర్నిచర్ అందించకపోవడంతో చికిత్స కోసం వచ్చే గర్భిణులు, వృద్ధులు, బాలింతలు కూర్చోవడానికి కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారని చొప్పదండి మండల బిజెపి కార్యదర్శి తాటికొండ కుమార్ విమర్శించారు. గత తెరాస ప్రభుత్వం ఎలాంటి ఫర్నిచర్ సమకూర్చక నిర్లక్ష్యం వహిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ మండలంలోనిఏఒక్క పల్లె దవకానకు ఫర్నిచర్ సమకూర్చకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. తక్షణం మండలంలోని పల్లె దవఖానాలన్నిటికీ ఫర్నిచర్ తో పాటు కనీస పరికరాలు వెంటనే అందించాలని కుమార్ డిమాండ్ చేశారు. **బిజెపి నేతకు సన్మానం:**రుక్మాపూర్ పల్లె దవాఖానకు రూ.5000 విలువచేసే బెంచీలు, తదితర సామాగ్రిని అందజేసిన బీజేపీ నాయకులు దొంతీసారపు సంపత్ ను బిజెపి మండల కార్యదర్శి తాటికొండ కుమార్ ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ కుమార్ 15 కోట్ల విలువ చేసే వస్తువులు అందజేస్తే గ్రామస్థాయిలో ఉన్న బిజెపి నాయకులు పూనుకొని పేషంట్ల కొరకు బెంచీల సమకూర్చుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజలు గమనించాలని కుమార్ కోరారు.కార్యక్రమంలో రుక్మాపూర్ ఉపసర్పంచి కోటగిరి శ్రీనివాస్, వార్డు సభ్యులు పోలే మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**యు ఐ పిటి కేసులు వేగంగా పూర్తి చేయాలి- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ పిటి) కేసులను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో పెండింగ్ కేసుల స్థితిగతులు, నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ల దాఖలుపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలని సూచించారు. మహిళలపై నేరాలకు సంబంధించి సాక్ష్యాధారాలను బలంగా కోర్టుకు సమర్పించి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.అలాగే ఎస్సీ/ఎస్టీ, పోక్సో కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందేలా చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలతో సమన్వయం పెంచాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, గంజాయి, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక బృందాలతో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీసీపీ మంచిర్యాల ఎ. భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో కట్టుదిట్టమైన పోలీస్ నాకాబంది

**నూతన సంవత్సర వేడుకలకు డీజేలకు అనుమతి లేదు**

**డీసీపీ బి. రామ్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి):** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గోదావరిఖని పరిధిలో పోలీసులు కట్టుదిట్టమైన నాకాబంది నిర్వహించారు. అక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వులతో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో ఈ నాకాబంది చేపట్టారు. గోదావరిఖనిలోని ఐదు ఇంక్లైన్, విటల్‌నగర్, తిలక్‌నగర్ డౌన్, తిలక్‌నగర్, రమేశ్‌నగర్, చంద్రశేఖర్‌నగర్, సంతోష్‌నగర్, ద్వారకానగర్ ప్రాంతాల్లో ఒకేసారి తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐలు, 12 మంది ఎస్‌ఐలు, సుమారు 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. వాహన తనిఖీల్లో డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ ఎం. రమేష్ స్వయంగా పాల్గొన్నారు. అక్రమ రవాణా, గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, అనుమానితుల కట్టడి, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టేందుకు వాహనాలు, వ్యక్తులను సమగ్రంగా తనిఖీ చేశారు.వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం, డ్రైవింగ్ లైసెన్స్, బీమా, ఫిట్‌నెస్, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలను పరిశీలించారు. మద్యం సేవించి వాహనం నడపడం, వేగంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో 80 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు, 3 కార్లకు జరిమానాలు విధించారు. వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని డీసీపీ స్పష్టం చేశారు. డిసెంబర్ 31న కూడా నాకాబంది కొనసాగుతుందని, రాత్రి 10 గంటల తర్వాత ప్రత్యేక మద్యం సేవించి వాహనం నడిపే తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. యువత తాత్కాలిక ఆనందాల కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ప్రజలు కుటుంబ సభ్యులతో ఇంట్లోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తేకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని, ప్రజలు పోలీసులకు సహకరించాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు.

# జనవరి 10లోపు ట్రాన్స్‌జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి

**స్వయం ఉపాధి యూనిట్లకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపు**



పెద్దపల్లి జిల్లా (ప్రతినిధి, (ప్రజాజ్యోతి), డిసెంబర్ 29: జిల్లాలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్లు స్వయం ఉపాధి కోసం జనవరి 10లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల స్వయం ఉపాధి, పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ ద్వారా పెద్దపల్లి జిల్లాకు రెండు యూనిట్లకు గాను రూ.లక్ష యాభై వేల నిధులను మంజూరు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గుర్తింపు కార్డు కలిగిన 18 నుంచి 55 సంవత్సరాల వయస్సు గల ట్రాన్స్‌జెండర్లు స్వయం ఉపాధి యూనిట్ల కోసం జనవరి 10లోపు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం (ఐడీఓసీ)లోని గది నంబర్ 114లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలకు 994949461, 9440852495 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు

# విద్యార్థులకు ప్రధానమంత్రి మోడీ కానుక సైకిల్ల పంపిణీ





మానకొండూర్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): మానకొండూర్ మండలంలోని ఊటూర్ గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానుకగా సైకిల్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు సైకిల్లు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి మియాపురం మధుసూదనాచారి, బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు, బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, బిజెపి మాజీ మండల అధ్యక్షులు, లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, ఊటూర్ సర్పంచ్ వెలిశెట్టి కళ్యాణి-కిషోర్, మాజీ ఎంపిటిసి గోపు శ్రీనివాస్ రెడ్డి, రెమిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాదా శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, బిజెపి నాయకులు: పోచంపల్లి శ్రీనివాస్, గంగాదేవి శ్రీనివాస్, ముద్దసాని వెంకటరాజు రెడ్డి, ముత్యం వినయ్, సింగారపు కుమారస్వామి, మద్దెల నరేష్, పిట్టల రవీందర్, బండారి హరిష్, ఉప్పు రవీందర్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి 5 వేలు, 2వ సారి 10 వేల రూపాయల జరిమానా**

**కేజీ వీల్స్ వాడకం నిషేధం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్- 29: రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేధించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీని పై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర షాపుల వేలం రూ5.16 లక్షల ఆదాయం



సుల్తానాబాద్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): నీరుకుల్ల-వేగురుపల్లి గ్రామాల మధ్య ఈ నెల 28న నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా వివిధ రకాల షాపుల కోసం సోమవారం బహిరంగ టెండర్ వేలం నిర్వహించారు. స్థానిక మానేరు రంగనాయక స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ ఈవో శంకర్ ఆధ్వర్యంలో ఈ వేలం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తలనీలాలు పోగు చేయుటకు రూ. 82,000లు, కొబ్బరికాయలు-బెల్లం అమ్మకానికి రూ. 1,82,999లు, తల్లి ఆరాధన అమ్మకానికి రూ. 1,80,333లు, కొబ్బరి ముక్కలు పోగు చేయుటకు రూ. 71,000లకు వేలం దక్కినట్లు ఈవో శంకర్ తెలిపారు. మొత్తం మీద వివిధ షాపుల వేలం, టెండర్ల ద్వారా రూ. 5,16,332ల ఆదాయం లభించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాంపల్లి సతీష్, ఉప సర్పంచ్ దాసరి సతీష్, మాజీ సర్పంచ్ కోటగిరి విజేందర్ గౌడ్, బూర్గు అంజయ్య గౌడ్, పొన్నం సంపత్ గౌడ్, కోటగిరి రమేష్ గౌడ్, క్యాదాసి సంజీవ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎనిమిది పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ప్రధాన**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): జిల్లాలో స్వచ్ఛత అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఎనిమిది పాఠశాలలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ప్రధానం చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంస పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద ఆరు ముఖ్య అంశాలపై స్వీయ మదింపు నిర్వహించుకున్నట్లు తెలిపారు. అనంతరం నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా బయటి నిపుణుల ద్వారా పాఠశాలలను తనిఖీ చేయించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎనిమిది పాఠశాలలను జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాలలుగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. త్రాగునీటి వసతులు, మరుగుదొడ్లు%--%మూత్రశాలల నిర్వహణ, విద్యార్థులకు చేతులు కడుక్కోవడానికి సౌకర్యాలు, పాఠశాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థుల ప్రవర్తన అవగాహన, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు (మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన వంటి చర్యలు) తదితర అంశాలను పరిశీలించి పాఠశాలలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ పాఠశాల ఎంపిక కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన మరింత మెరుగుపడిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, సహాయక వైద్య అధికారి డాక్టర్ పి.యం. షేక్, ప్రధాన వైద్యాధికారి కవిత, సంబంధిత ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు అనే ఆయుధమే చైతన్యవంతులను చేస్తుంది

**సర్పంచ్ రేకుల జ్యోతి**



కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గల పాఠశాలను సర్పంచ్‌వార్డు సభ్యులు సోమవారం రోజున పాఠశాలను పరిశీలించారు. అవసరాలను హెచ్ఎం సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఉపాధ్యాయ బృందం శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ ఎడ్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు సన్మానించిన

**మండల విద్యాధికారి సిరి మల్లె మహేష్**





కాల్వశ్రీరాంపూర్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పులూరి జగదీశ్వర్ రావు కు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ శాలువతో ఆయనను సోమవారం రోజున సత్కరించారు.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లా వద్ద అందుబాటులో 10 వేల 131 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్**

**యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు**

**యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్-29:- సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో



అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్ లో సాగు విస్తీర?ం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకు 15 వేల 162 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్) , ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన పెద్దపల్లి జిల్లాలో 10 వేల 131 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చుని తెలిపారు .ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి ద ృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి ద ృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**146 దరఖాస్తుల రాక**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 29 (ప్రజాజ్యోతి): ప్రజావాణి



అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికారికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీఎస్ఓ, డీఈఓ, నీటి పారుదల శాఖకు 2 చొప్పున, సీపీఓ, డీఏఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్టీసీకి ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయానికి జిల్లాస్థాయి ఎస్ హెచ్ వి ఆర్ అవార్డు

సుల్తానాబాద్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం స్వచ్ఛ్-హరిత కార్యక్రమాల అమలులో ఆదర్శంగా నిలిచి స్వచ్ఛ్ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్ వి ఆర్)లో జిల్లాస్థాయి అవార్డును కైవసం చేసుకుంది. ఈ ప్రతిభతో పాఠశాల రాష్ట్రస్థాయి అవార్డులకు నామినేట్ కావడం గమనార్హం.సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్నకు అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.పాఠశాలలో త్రాగునీటి వసతులు, మరుగుదొడ్లు-మూత్రశాలల సమర్థ నిర్వహణ, విద్యార్థులకు వసతి మరియు పడక సౌకర్యాలు, పాఠశాల భవనం-పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే చర్యలు, మిషన్ లైఫ్ కార్యక్రమాల అమలు, ఈకో క్లబ్-గ్రీన్ క్లబ్ కార్యకలాపాల ద్వారా మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిర్మూలనపై చేపట్టిన కార్యక్రమాలను



అధికారులు క్షుణ?ంగా పరిశీలించి ఉత్తమ స్వచ్ఛ్ పాఠశాలగా ఎంపిక చేశారు.పాఠశాల సిబ్బంది అంకితభావం, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో ఈ గుర్తింపు సాధ్యమైందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలోనూ ఇదే స్థాయి ప్రతిభను కొనసాగిస్తూ మరిన్ని గుర్తింపులు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఎంఎల్హెచ్ పీలకు సమీక్ష సమావేశం

**జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలు చేరుకోవాలి**

**డీఎంహెచ్వో డా. ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): జిల్లాలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎం.ఎల్.హెచ్.పీలు) కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనం (ఐడీఓసీ), పెద్దపల్లి లోని మినీ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఎం.ఎల్.హెచ్.పీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ నెలవారీ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని సూచించారు. అమలైన కార్యక్రమాల వివరాలను సంబంధిత వెబ్సైట్లలో సమయానుకూలంగా నమోదు చేయాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో సమయపాలన పాటించాల్సిన అవసరం ఉందని కూడా స్పష్టం చేశారు.అనంతరం వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై



సంబంధిత ప్రోగ్రామ్ అధికారులు సమీక్ష నిర్వహించి, పలు సూచనలు, మార్గదర్శకాలు అందజేశారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవానీ, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. మధుసూదన్, జిల్లా డేటా మేనేజర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా సట్టు కనకయ్య,- ప్రధాన కార్యదర్శిగా ఎండి. షమీఉల్లాకన్ ఎన్నిక**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 29: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించగా, జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి సట్టు కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి. షమీఉల్లాకన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అనాసి జ్యోతి, ఆర్థిక కార్యదర్శిగా రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మల్యాల శంకరయ్య, గౌరవ సలహాదారుగా కే. సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధిగా జి. రవి ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల కార్యక్రమానికి పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెట్ పరీక్షలను పండితులకు వారి వారి భాషలలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షనర్లకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని, పెండింగ్ డీఏలను తక్షణమే ప్రకటించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు పండిత్ పోస్టులను మంజూరు చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎన్. బిక్షపతి, రాష్ట్ర ప్రతినిధి జహంగీర్తో పాటు వివిధ భాషల పండితులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ చే బట్టలు బియ్యం పంపిణీ

**ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళీధర్ గౌడ్**

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం ఎరుకల హనుమ రాజు ఆకస్మిక దుర్మరణంతో తన భార్య పిల్లలు తీవ్ర ఇబ్బందులతో ఒక పూరి గుడిసెలో కటిక పేదరికం జీవనం కొనసాగిస్తున్న తన భార్య హనుమ సుజాత ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కనీసం బాత్రూం లేని పరిస్థితిని చూసి చలించి అమ్మ ఫౌండేషన్ వారిచే తీవ్ర చలి ద ృష్టిలో పెట్టుకొని బట్టలు



50 కేజీల బియ్యము పంపిణీ చేసినట్టు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళి గౌడ్ తెలిపారు. ప్రభుత్వము వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉపాధి మార్గం చూపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా పంపిణీ కు పటిష్ట చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**


**భూ విస్తీర?ం ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి**

**10 రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ అమలు**

**యూరియా పంపిణీ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కానారెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 29:** సాగు చేసే ప్రతి రైతుకు అవసరమైన మేర సమ ృద్ధిగా యూరియా సకాలంలో పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు .రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీ పై ముఖ్య కార్యదర్శి కే రామక ృషారావు తో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీక ృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా సరిగ్గా లేని కారణంగా గత సీజన్ లో యూరియా సరఫరా లో కొంత ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులకు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మంత్రి తెలిపారు. ప్రస్తుత యాసంగి సీజన్ కు ఎటువంటి యూరియా కొరత లేదని, జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదన అందించిన వెంటనే స్టాకు పంపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్యాక్స్ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులకు నీడ ఉండేలా షామియానా, త్రాగు నీరు వసతి కల్పించాలని మంత్రి తెలిపారు.యాప్ వినియోగం లేని జిల్లాలలో రైతుల పట్టా పాస్ పుస్తకాలను పరిశీలించి భూ విస్తీరం ఆధారంగా యూరియా అమ్మకాలు జరిగేలా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బందిని సెల్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఉన్న యూరియా స్టాక్ వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేయాలని, ప్రతి సెంటర్ వద్ద అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. భారీ సబ్సిడీ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే యూరియా రైతులకు మాత్రమే చేరాలని, ఇతర అవసరాల కోసం బదిలీ కావద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు యూరియా స్టాక్ వివరాలను కలెక్టర్లు పరిశీలించాలని, అవసరం ఉన్న చోట వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. రాబోయే పది రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ క ృషారావు మాట్లాడుతూ,సకాలంలో యూరియా పంపిణీ 70 లక్షల మంది రైతుల సంబంధించిన సున్నితమైన అంశమని, దీనిని జిల్లా కలెక్టర్ లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సి.ఎస్ సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా స్టాక్, డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఎక్కడ ఉన్నాయి, ప్రతిరోజు ఎంత యూరియా పంపిణీ జరుగుతుంది వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు .రైతులకు యూరియా పంపిణీ చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు మీడియా కు అందిస్తూ సానుకూల ద ృక్పథం ఏర్పడేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం కంటే 87 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడ ఎటువంటి కొరత లేదని, మొత్తం 11 వేల 912 సెల్ పాయింట్ల ద్వారా యూరియా రైతులకు విక్రయిస్తున్నామని అన్నారు. మహబూబ్ నగర్ , జనగాం, నల్గొండ, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాలో డిసెంబర్ 20 నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా డిఫరెన్స్ జరుగుతుందని, 82 వేల 59 మంది రైతులు 2 లక్షల 1 వేల 789 బ్యాగుల యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, యూరియా బుకింగ్ యాప్ ద్వారా పెద్దపెల్లి జిల్లాలో 22 వేల మంది రైతులు దాదాపు 60 వేల యూరియా బ్యాగులను బుక్ చేశారని తెలిపారు. రైతులు ఎకరానికి కేటాయించే యూరియా బస్తాల సంఖ్య పెంచాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. యాప్ వినియోగం పట్ల రైతులు సంత ృప్తి వ్యక్తం చేస్తున్నారని, యూరియా బుకింగ్ లో ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు విజయవంతమైన శస్త్రచికిత్స

**వైద్యుల తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన ఘటన**

**పెద్దపల్లి, జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 29:** పెద్దపల్లి జిల్లా రంగంపల్లి గ్రామానికి చెందిన 35 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరింది. వైద్యులు పరీక్షలు, స్కానింగ్ చేయగా గర్భసంచి పక్కన ఉన్న ట్యూబ్‌లో గర్భం ఏర్పడి అది పగిలిపోవడంతో కడుపులో తీవ్ర రక్తస్రావం జరిగి పేషెంట్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.ఈ పరిస్థితిని గమనించిన గైనకాలజిస్ట్ డాక్టర్ నయన వెంటనే స్పందించి అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీలో డాక్టర్ నయనతో పాటు డాక్టర్



రామం, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.సదరు శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి):** రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కరీంనగర్లో షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ స్త్రీ,పురుషుల షూటింగ్ బాల్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 30,31, జనవరి 1వ తేదీలలో వరంగల్ జిల్లా అన్నారం షరీఫ్లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం ఇంజెక్షన్‌తో తీవ్ర అనారోగ్యం

**ప్రైవేటు ఆసుపత్రిలో లక్షల బిల్లులు**

**బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి, డిసెంబర్ (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గ్రామంలో ఏఎన్ఎం నిర్లక్ష్య వైద్యం వల్ల నీలారపు సతీష్ (మాజీ పోలీస్ స్టేషన్ ప్రైవేట్ డ్రైవర్) తీవ్ర అనారోగ్యానికి గురైన ఘటన కలకలం రేపుతోంది. బాధితుడికి సరైన చికిత్స అందించకుండా ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకులు లక్ష 40 వేలకు పైగా వసూలు చేసి వదిలేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.డిసెంబర్ 7న సతీష్‌కు ఇంట్లో విద్యుత్ షాక్ తగలడంతో, అతని భార్య రజిత గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడికి సమాచారం అందించారు. ఆర్ఎంపి వైద్యుడు తన భార్య అయిన ప్రభుత్వ ఏఎన్ఎం శిరీషతో కలిసి సతీష్ ఇంటికి వచ్చి ఇంజెక్షన్ ఇచ్చారని రజిత తెలిపారు. ఇంజెక్షన్ వేసిన వెంటనే సతీష్ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో, ఆర్ఎంపి వైద్యుడు తమకు కరీంనగర్లో ప్రైవేటు ఆసుపత్రి ఉందని చెప్పి అక్కడికి తరలించారని ఆమె పేర్కొన్నారు.కరీంనగర్లోని ఏషియన్ ప్రైవేటు ఆసుపత్రిలో మూడు రోజులు చికిత్స చేసిన అనంతరం ఇంటికి పంపించారని, అయితే ఆసుపత్రికి వెళ్లి తిరిగివచ్చే క్రమంలో సతీష్‌కు చేతి, కాలు పనిచేయకుండా పక్షవాత లక్షణాలు కనిపించాయని రజిత వాపోయారు. ఆసుపత్రి నిర్వాహకులు సరైన చికిత్స అందించకుండా భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.తన భర్త పరిస్థితిపై గ్రామస్తులతో కలిసి ఆర్ఎంపి వైద్యుడిని నిలదీయగా, తమపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వేధింపులకు గురి చేశారని బాధితులు తెలిపారు. ఈ ఘటనకు కారణమైన ఏఎన్ఎం శిరీషతో పాటు ఆర్ఎంపి వైద్యుడు సతీష్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యశాఖ అధికారికి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న ఏఎన్ఎం ఇంజెక్షన్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం జ్యోతి డిమాండ్ చేశారు.



# మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో ద్వితీయ బహుమతి**

**మంథని, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** చెకుముకి రాష్ట్రస్థాయి పోటీల్లో మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. కరీంనగర్ లోని పారమిత హై స్కూల్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన చెకుముకి సైన్స్ సంబరాలలో రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విక్రాంత్ (10వ తరగతి), మణి చరణ్ (9వ తరగతి), సుశృత (8వ తరగతి) రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు సంయుక్త సూక్ష్మ దర్శిని బహుమతిగా అందజేశారు. అదుతే ప్రతిభ చాటి



రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు అభినందించారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు**



**కోరుట్ల, డిసెంబర్ 29 ప్రజాజ్యోతి:** కోరుట్ల సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నూతన సంవత్సర వేడుకల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ప్రత్యేకించి కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి తదితర ప్రాంతాల్లో పోలీసులు గస్తీని పెంచినట్లు వెల్లడించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన సంవత్సర సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.యువత హంగామా, శబ్ద కాలుష్యం, రహదారి ప్రమాదాలు జరగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి, నూతన సంవత్సరాన్ని ఆనందంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

# మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, సర్పంచ్ దాసులకు పద్మశాలీల సన్మానం

**మేడిపల్లి డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో సోమవారం జడ్పీ మాజీ చేర్మెన్ తుల ఉమ సర్పంచ్ మకిలి దాస్ లకు పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి అందుబాటులో వుండే నాయకుడు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వ్యక్తి సర్పంచు కావడం ఆనందంగా ఉందన్నారు. యువకుడు చిన్న వయసులోనే ఉపసర్పంచ్ గాగెలిచిన తోపారపు అర్జున్, వార్డ్ సభ్యులు సుమలత రాజశేఖర్, భూమల మల్లేష్, గోస్కి లక్ష్మి పూలమాలలు, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మ్యాకల రాజేశం, ఉపాధ్యక్షులు



దీకొండ గంగాధర్, కార్యదర్శి రాంపల్లి మురళి, కోశాధికారి మ్యాకల కిషోర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- సంఘటిత పోరాటంతోనే సమస్యల పరిష్కారం టీఎన్జీఓ,ట్రెసా,నేతలు**

**కోరుట్ల,డిసెంబర్ 29 ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో గ్రామ పాలన అధికారుల నూతన జిల్లా కార్యవర్గం ఎన్నికలు సోమవారం జగిత్యాల పట్టణంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా టీఎన్జీఓ జిల్లా సహాధ్యక్షులు ఎం.డి. మహమూద్ వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీఎన్జీఓ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మెట్పల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి, మనోజ్, తిరుపతి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారుల సమస్యల పరిష్కారానికి సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలపై సమిష్టిగా పోరాడితేనే న్యాయం సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో



గ్రామ పాలన అధికారుల నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు గా ఎం.రాకేష్ కుమార్ కార్యదర్శి ఎం. రవీందర్,కోశాధికారి జగితి ఉపాధ్యక్షులు సుదర్శన్, సుధాకర్, సువర?, ప్రశాంత్, సుజాత జాయింట్ సెక్రటరీలు శ్రీధర్, రాజశేఖర్, జనార్దన్, గణేష్, అంజలి గా పబ్లిసిటీ సెక్రటరీలు వినోద్, నవీన్, మహేష్, భూమేశ్వర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలునరేష్, సాజిద్, జితేందర్ కార్యవర్గ సభ్యులు విజయ్, మల్లేష్, లక్ష్మయ్య, నరేష్, నరేందర్, గంగరాజం,సంజయ్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అతిథులు అభినందించి, గ్రామ పాలన అధికారుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

# బిజెపిలో చేరిన ఉపసర్పంచ్ లు వార్డ్ సభ్యులు



**వేములవాడ డిసెంబర్, 29:(ప్రజాజ్యోతీ:** వేములవాడ నియోజకవర్గం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మచ్చ శేఖర్ మరియు ఆరేపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ముజేడి రాంబాబు అర్బన్ బి జె పి మండలాధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గం బి. జె. పి.ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు సమక్షంలో భారతీయజనతాపార్టీలో చేరారు తదనంతరం బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని మర్యాదపూర్వకంగా కలిశారు తదనంతరం వారికి బి. జె. పి జిల్లా అధ్యక్షుడు స్వాగతించి, వారికి చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల బి. జె. పి.ప్రధాన కార్యదర్శిగుండెకర్లలక్ష్మణ్ ,ఆరేపల్లి గ్రామఉపసర్పంచ్ సిలువేని ప్రశాంత్ మండల ఉపాధ్యక్షులు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,వార్డ సభ్యులు సోళ్ల దేవేందర్ నాయకులు కట్ట శ్రీకాంత్బాలక ృష? కంసాని రావు,గాండ్ల తిరుపతి,పోచంపల్లి భాను,నంజివరెడ్డి, దామోదరరెడ్డి,పేరంగానిమల్లేశం,అల్లుగొండసందీప్పెడపెల్లి కళ్యాణ్, జోగు. శేఖర్ తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా అజర్ భాయ్ జన్మదిన వేడుకలు

**- నిరుపేదలకు ఆహార పంపిణీతో సామాజిక సేవకు నాంది**






**కోరుట్ల, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో యువ నాయకుడు, సేవాభావానికి చిరునామాగా నిలిచిన అజర్ బాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు కలిసి నిరుపేదలు, పేదలకు ఆహార పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచారు.పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పేదలు, వృద్ధులకు, ప్యాకెట్లు అందజేశారు. జన్మదినం అంటే కేవలం ఆనందోత్సవం కాదు%ఇతరుల ఆకలి తీర్చడమే నిజమైన ఆనందం అనే భావనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకూ సహాయం అందించాలనే సంకల్పంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అజర్ బాయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు ప్రశంసించారు.

# గణపురం గ్రామపంచాయతీలో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు




**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29 :** గణపురం గ్రామపంచాయతీలో సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు సోమవారం ఆర్‌ఓ ప్లాంట్ ను సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వివిధ పనులు నిమిత్తమై వచ్చే వారి సౌకర్యార్థం ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగిందని రాధిక, శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటి కృష? గౌడ్, మాజీ కోఆప్షన్స్ సభ్యులు ఎండి చోటే మియా, వార్డు సభ్యులు కట్ట మురళి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన అప్పయ్య పల్లి సర్పంచ్ రమేష్

## గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎలక పెల్లి రమేష్ సోమవారం గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని గణపురం సీఐ కరా?కర్ రావు ఎస్ఐ రేఖ అశోక్ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు కలిసికట్టుగా పనిచేసి అప్పయ్య పల్లి పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా సహాయ సహకారాలు అంద జేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బోలాడ్ల ప్రభాకర్ రెడ్డి. దోమల రాజయ్య. శనిగరప్ భద్రయ్య ఎలకపల్లి రవి లు పాల్గొన్నారు.

# పరశురాం పల్లి గ్రామాభివృద్ధికి సహకరించండి

## సింగరేణి జిఎంను కలిసిన సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామాభివృద్ధికి సహకరించాలని సోమవారం ఆ గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య యాదవ్ గ్రామ సమస్యలను జిఎం దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి నిర్వాసిత గ్రామమైన పరుశురాం పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరించాలని జిఎం కు విజ్ఞప్తి చేశారు.

# రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29.** గాంధీనగర్ గ్రామ నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గాంధీనగర్ గ్రామంలో గొర్రెలు మేకల మందలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గొర్రెలు మేకలకు ప్రతి సంవత్సరం మూడుసార్లు నట్టల నివారణ మందు త్రాగించాలని సూచించారు. పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నట్టల నివారణ మందుల వల్ల గొర్రెలు మేకలలో నట్టలను సమూలంగా నిర్మూలన జరుగుతుందని అదేవిధంగా జీవాల లో పునరుత్పత్తి సామర్థ్యం పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధం మమత- సుధాకర్, గొల్ల కురుమ పెద్దమనిషి పెంట చిరంజీవి, బొచ్చు అభిషేక్, బినివేన సమ్మయ్య, మాదం పోషాలు, బినవేన రాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్,జంగా నగేష్, ఇంజపల్లి ప్రవీణ్, కుర్రి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రాధిక దంపతులు



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29 :** గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ ను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు తన వంతు సహకరిస్తానని అన్నారు.

# నెక్కొండ సర్పంచ్‌కు మేరు సంఘం ఘన సన్మానం



**నెక్కొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన సర్పంచ్‌ను మండల మేరు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగి 842 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఆయనను మేరు సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. భారీ విజయంతో సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీతకు శాలువా కప్పి, పూలమాలలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ మేరు సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు మరియు కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ కు సన్మానం చేసిన గ్రీన్ రే సోలార్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** గణపురం గ్రామవాసి పత్యం శివకుమార్ గ్రీన్ రే సోలార్ ఎనర్జీమేనేజింగ్ డైరెక్టర్ సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి శ్రీనివాస్ రాధిక ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారితో గ్రీన్ రే సోలార్ యూనిట్ల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోలార్ ద్వారా విద్యుత్తు వినియోగం వ్యవసాయం, గృహ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సోలార్ ద్వారా విద్యుత్తు బిల్లును ఆదార్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కేంద్రంలోనే గ్రీన్ రే సోలార్ ఎనర్జీ కార్యాలయం అందుబాటులో ఉందని, సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే ఔత్సాహకులు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో 10వ వార్డు సభ్యుడు కట్ట మురళి పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసిని పరామర్శించిన డా.పేట భాస్కర్



**బుగ్గారం డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల మాజీ జడ్పీటీసి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదినేని రాజేందర్ తండ్రి రాజమల్లు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ సోమవారం మున్నూరు కాపు సంఘం, జేఏసీ జిల్లా నాయకులతో కలిసి బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో బాదినేని రాజేందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న డా. పేట భాస్కర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు రేగుల మోహన్, మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు శంకర్, జిల్లా నాయకులు బోమ్మెన శ్రీవారి తదితరులు పాల్గొన్నారు.